నడిరోడ్డుపై మహిళ వినూత్న పోరాటం

హైదరాబాద్ రోడ్ల దుస్థితిపై ఆగ్రహం

వర్షపు నీటిగుంతలో కూర్చొని నిరసన • మార్పురాని పాలనపై మేల్కొలిపే యత్నం

బిగొచ్చిన కార్పొరేటర్.. రోడ్డు వేస్తామని హామీ • తాత్కాలికంగా మట్టిపోసి గుంతల పూడ్చివేత

బండ్లగూడ ఆనంద్‌నగర్ చౌరస్తాలో రోడ్డుపై గుంతలను తొలగిస్తున్న జేసీబీ యంత్రం

మన్సూరాబాద్, మే 23: హైదరాబాద్ మహానగరం పరిధిలోని కుంట్లూరు న్యూ జీవీఆర్ కాలనీలో నిహారిక నివాసం ఉంటున్నది. ఓ ప్రైవేటు ఉద్యోగం చేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉంటున్నది. గురువారం నిహారిక ఆనంద్‌నగర్ చౌరస్తా మీదుగా తన ఇద్దరు పిల్లలతో ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా గుంతలమయమైన రోడ్డుపై వాహనం అదుపు తప్పి ముగ్గురూ కిందపడ్డారు. ఈ ఘటనలో వారికి స్వల్పగాయాలయ్యాయి. వెంటనే తేరుకున్న ఆమె ఇద్దరు పిల్లల్ని ఇంటి వద్ద వదిలి తిరిగి ప్రమాదం జరిగిన చోటుకు వచ్చింది. మార్పు రాని ఈ పాలనలో పాలకులకు కనువిప్పు కలిగించాలనుకున్నది. అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ రోడ్డుపై గుంతల్లో నిలిచిన బురద నీటిలో కూర్చొని వినూత్న నిరసనకు దిగింది. 'రోడ్లు బాగు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలి' అన్న ప్లకార్డును ప్రదర్శిస్తూ అరగంటపాటు బురదనీటిలో కూర్చొని నిరసన తెలిపింది. గుంతలమయంగా మారిన రోడ్లతో ఎందరో ప్రమాదాల బారినపడుతున్నా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఆ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. ఆమె నిరసనను ఎక్స్‌లో ట్వీట్ చేయగా అది ఇప్పుడు వైరల్‌గా మారింది. నిహారిక నిరసన ఫొటోలు వివిధ సోషల్ మీడియాలో కూడా వైరల్ కావడంతో ప్రజలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

భీష్మించిన మహిళ .. స్పందించిన కార్పొరేటర్

రోడ్డుపై నీటి గుంతలో నిరసన తెలుపుతున్న విషయం తెలిసి అక్కడి ట్రాఫిక్ పోలీసులు జోక్యం చేసుకున్నా ఆమె తన పట్టు వదలలేదు. జీహెచ్‌ఎంసీ అధికారులు వచ్చి స్పష్టమైన హామీ ఇవ్వాలంటూ పట్టుబట్టారు. ఈ విషయం తెలుసుకున్న నాగోల్ కార్పొరేటర్ ఘటనా స్థలానికి చేరుకొని రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరైనా ఎన్నికల కోడ్ ఉన్నందున పనులు చేపట్టలేదని ఆమెకు వివరించారు. కోడ్ ఎత్తివేయగానే రోడ్లను బాగు చేస్తామని ఆమెకు నచ్చజెప్పారు. ముందస్తుగా యుద్ధప్రాతిపదికన మట్టితో నీటిగుంతలను పూడ్చి ప్రమాదాలు జరగకుండా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆమె తన నిరసనను విరమించారు. సాయంత్రం కార్పొరేటర్ చొరవతో అధికారులు గుంతల్లో నిలిచిన నీటిని తొలగించి మట్టితో గుంతలను పూడ్చివేశారు. దీంతో నిహారికను ఆ ప్రాంత వాసులు అభినందనల్లో ముంచెత్తుతున్నారు.

సత్వరమే కాళేశ్వరం పునరుద్ధరణ పనులు

- ఇరిగేషన్‌శాఖ అధికారులకు మంత్రి ఉత్తమ్‌కుమార్ ఆదేశం
- మేడిగడ్డను సీఎం రేవంత్ సందర్శిస్తారని వెల్లడి

సచివాలయంలో ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, మే 23 (నమస్తే తెలంగాణ): మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల రక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీ సిఫారసు చేసిన పనులను సత్వరమే పూర్తి చేయాలని ఇరిగేషన్‌శాఖ ఉన్నతాధికారులకు సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. మేడిగడ్డ పునరుద్ధరణ పనులపై ఇరిగేషన్‌శాఖ సెక్రటరీ రాహుల్‌బొజ్జాతో కలిసి ఉన్నతాధికారులతో గురువారం ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీ సిఫారసుల మేరకు క్షేత్రస్థాయిలో చేపట్టిన పనులపై ఆరా తీశారు. అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వర్షాలు వచ్చేలోగా పనులను పూర్తిచేయాలని ఇరిగేషన్‌శాఖ అధికారులను ఆదేశించారు. త్వరలోనే క్షేత్రస్థాయిలో పనులను సీఎం రేవంత్‌రెడ్డి సందర్శిస్తారని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఇరిగేషన్‌శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్‌జీవన్ పాటిల్, ఈఎన్సీ అనిల్‌కుమార్, ఈఎన్సీ (ఓఅండ్‌ఎం) నాగేందర్‌రావు, ఎల్‌అండ్‌టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సీడబ్ల్యూపీఆర్ఎస్ చేతికి ఇన్వెస్టిగేషన్ రిపోర్ట్

- రెండో రోజూ కొనసాగిన పరిశీలన
- ఇరిగేషన్‌శాఖ అధికారులతో ప్రత్యేక భేటీ

హైదరాబాద్/జయశంకర్ భూపాలపల్లి, మే 23 (నమస్తే తెలంగాణ): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం బరాజ్‌లలో పార్సన్, ఆప్కాన్స్ సంస్థలు చేసిన ఇన్వెస్టిగేషన్ రిపోర్టును పుణెకు చెందిన సీడబ్ల్యూపీఆర్ఎస్ (సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్ స్టేషన్)నిపుణుల బృందం చేతికి అందింది. త్వరలోనే మరోసారి వచ్చి అధ్యయనం చేస్తామని ఆ బృందం వెల్లడించింది. మేడిగడ్డ బరాజ్ కుంగుబాటుతోపాటు, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లపై సీపేజీలకు గల కారణాలు, సాంకేతిక సమస్యలపై పూర్తిస్థాయి అధ్యయనానికి ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీ సూచన మేరకు ఇరిగేషన్‌శాఖ సీడబ్ల్యూపీఆర్ఎస్‌ను సంప్రదించింది. సీడబ్ల్యూపీఆర్ఎస్‌కు చెందిన జియో టెక్నికల్ ఇన్వెస్టిగేషన్ నిపుణులు సైంటిస్ట్ జేఎస్ ఎల్లబుడ్కర్, జియోఫిజికల్ ఇన్వెస్టిగేషన్ నిపుణులు సైంటిస్ట్ సీ డాక్టర్ ధనుంజయ్ నాయుడు, నాన్ డిస్ట్రక్టివ్ పరీక్షల నిపుణులు డాక్టర్ ప్రకాశ్ పాలె బృందం బుధవారం మేడిగడ్డ, అన్నారం బరాజ్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. గురువారం సుందిళ్ల బరాజ్‌ను క్షేత్రస్థాయిలో సందర్శించింది. బరాజ్‌ల్లోని లోపాలపై ఆప్కాన్స్, పార్సన్ సంస్థలు ఇప్పటికే నిర్వహించిన ఈఆర్టీ (ఎలక్ట్రో రెసిస్టివిటీ టెస్ట్) తదితర పరీక్షలకు సంబంధించిన నివేదికలను అడిగి తీసుకున్నది.

సచివాలయంలో భేటీ

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లను క్షేత్రస్థాయిలో సందర్శించిన అనంతరం హైదరాబాద్‌కు చేరుకున్న సీడబ్ల్యూపీఆర్ఎస్ బృందం సచివాలయంలో రాష్ట్ర ఇరిగేషన్‌శాఖ ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా భేటీ అయ్యింది. క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశాలపై అధికారులతో చర్చించింది. ఎన్‌డీఎస్‌ఏ కమిటీ చేసిన మధ్యంతర సిఫారసులకు అనుగుణంగా చేపట్టిన పనులపై ఆ బృందం అడిగి తెలుసుకున్నది. అనంతరం బరాజ్‌లలో లోపాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేసేందుకు తదుపరి టెస్టులపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని ఇరిగేషన్ అధికారులకు ఈ సందర్భంగా వెల్లడించింది. ఆ మేరకు ప్రత్యేకంగా నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసుకుని త్వరలోనే మరోసారి బరాజ్‌లను సందర్శిస్తామని, అవసరమైన పరీక్షలు చేస్తామని వెల్లడించింది.

'కాళేశ్వరం'పై నిపుణుల కమిటీ ఏర్పాటు

- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సిఫారసుతో నియామకం
- కమిటీపై సీనియర్ ఇంజినీర్ల విమర్శలు

హైదరాబాద్, మే23 (నమస్తే తెలంగాణ): జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సిఫారసు మేరకు కాళేశ్వరం ప్రాజెక్టులోని లోపాలపై అధ్యయనం చేసేందుకు వివిధ విభాగాల నిపుణులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు ఇరిగేషన్ శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపింది. ఫీల్డ్ ఎక్స్‌పర్ట్‌గా, కన్వీనర్‌గా విశ్రాంత చీఫ్ ఇంజినీర్ కే శ్రీకాంత్, సివిల్ (స్ట్రక్చరల్) ఎక్స్‌పర్ట్‌గా జేఎన్టీయూ ఎమిరిటస్ ప్రొఫెసర్, నిట్ వరంగల్ విశ్రాంత ప్రొఫెసర్ సీబీ కామేశ్వర్‌రావు, మెకానికల్ ఎక్స్‌పర్ట్‌గా విశ్రాంత సీఈ కే సత్యనారాయణ, జియో టెక్నికల్ ఎక్స్‌పర్ట్‌గా వరంగల్ నిట్ ప్రొఫెసర్ రమణమూర్తి, హైడ్రాలజీ, ప్లానింగ్ ఎక్స్‌పర్ట్‌గా ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ టీ శశిధర్‌ను ప్రతిపాదించింది. వారితో నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని ఇరిగేషన్‌శాఖ విజ్ఞప్తి చేసింది. ఇదిలా ఉంటే ఇరిగేషన్‌శాఖ ప్రతిపాదించిన నిపుణుల కమిటీపై సీనియర్ ఇంజినీర్లు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. కమిషన్ సూచనలకు భిన్నంగా కమిటీలో మెంబర్లను ప్రతిపాదించారని ఆరోపిస్తున్నారు. జాతీయస్థాయిలో, రాష్ట్రస్థాయిలో ప్రముఖ సంస్థలకు చెందిన విషయ నిపుణులతో కమిటీని ఏర్పాటు చేయాలని కమిషన్ సూచిస్తే, అందుకు భిన్నంగా గతంలో విధులు నిర్వర్తించిన ఇంజినీర్లనే ప్రతిపాదించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. మరీ ముఖ్యంగా కన్వీనర్‌గా, ఫీల్డ్ ఎక్స్‌పర్ట్‌గా విశ్రాంత ఇంజినీర్ కే శ్రీకాంత్ పేరును ఏ ప్రమాణాల ఆధారంగా ప్రతిపాదించారో తెలియడం లేదని ఇంజినీర్లు విమర్శిస్తున్నారు. సదరు ఇంజినీర్ ఎస్ఈగా ఉన్న సమయంలోనే మిడ్‌మానేరు కరకట్టలు కుంగిపోయాయని ఉదహరిస్తున్నారు. అదేవిధంగా ఏసీబీ అధికారులకు చిక్కిన విషయాన్ని సీనియర్ ఇంజినీర్లు గుర్తుచేస్తున్నారు. ఇది నిపుణుల కమిటీ కాదని, ఈఎన్సీ అనిల్‌కుమార్ వ్యక్తిగత కమిటీలా ఉందని సీనియర్ ఇంజినీర్లు నిర్వచిస్తుండడం ఇప్పుడు డిపార్ట్‌మెంట్‌లో చర్చనీయాంశంగా మారింది.

భువనగిరి దవాఖానలో చీకట్లు 7 నిమిషాలేనట!

- వెల్లడించిన సూపరింటెండెంట్
- ఇంజినీరింగ్, విద్యుత్తు, హెల్త్ అధికారుల బిద్దుబాటు చర్యలు
- కొత్త ఆటోమెటిక్ జనరేటర్ ఏర్పాటుకు కలెక్టర్ ఆదేశాలు
- దవాఖానలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సందర్శన
- 'నమస్తే తెలంగాణ' కథనంతో కదిలిన జిల్లా యంత్రాంగం

జనరేటర్ రూమ్‌ను పరిశీలిస్తున్న అధికారులు

యాదాద్రి భువనగిరి/హైదరాబాద్, మే 23 (నమస్తే తెలంగాణ): యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని దవాఖానలో బుధవారం రాత్రి 7 నిమిషాలు మాత్రమే కరెంటు పోయిందని సూపరింటెండెంట్ పేర్కొన్నారు. విద్యుత్తు సరఫరాలో అంతరాయం, జనరేటర్ మొరాయింపు నేపథ్యంలో 'దవాఖానలకూ కరెంట్ కోతలు' శీర్షికన గురువారం 'నమస్తే తెలంగాణ'లో కథనం ప్రచురితమైంది. దీనికి జిల్లా యంత్రాంగం స్పందించింది. ఇంజినీరింగ్, విద్యుత్తు, ఆరోగ్య శాఖ అధికారులు దవాఖానను సందర్శించి దిద్దుబాటు చర్యలు చేపట్టారు. జనరేటర్ గదిని పరిశీలించి మరమ్మతులు చేయించారు. త్వరలోనే ఆటోమెటిక్ జనరేటర్ అందుబాటులోకి తేవాలని కలెక్టర్ హన్మంతు కే జెండగే ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని ఆలేరు, రామన్నపేట, చౌటుప్పల్ తదితర ప్రధాన దవాఖానల్లో కరెంట్ సమస్యలపై కూడా ఆరా తీశారు.

వేర్వేరుగా శాఖల నివేదిక

భువనగిరి జిల్లా దవాఖానలో బుధవారం రాత్రి విద్యుత్తు లేక రోగులు అవస్థలుపడ్డ ఘటనపై ప్రభుత్వం వివరణ ఇచ్చింది. కేవలం 7 నిమిషాలు మాత్రమే దవాఖానలో చీకటి ఉన్నట్టు దవాఖాన సూపరింటెండెంట్ చిన్నానాయక్ పేర్కొన్నారు. ఘటనకు గల కారణాలను వివరిస్తూ నివేదిక అందించాలని హెల్త్, విద్యుత్తు శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలు ఆదేశాలు జారీ చేయడంతో.. సూపరింటెండెంట్, జిల్లా విద్యుత్తు అధికారులు వేర్వేరుగా నివేదికలను అందజేశారు. దవాఖానలో రాత్రి 9:05 నుంచి 9:12 గంటల మధ్య 7 నిమిషాలు మాత్రమే జనరేటర్ పనిచేయలేదని, ఆ తర్వాత వెంటనే పునరుద్ధరించామని 'నమస్తే తెలంగాణ'తో చిన్నానాయక్ తెలిపారు. త్రీఫేజ్ లైన్ ట్రిప్ కావడంతో విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలిగిందని, రాత్రి 8:45 నుంచి రాత్రి 9:25 వరకు కరెంట్ పోయిందని విద్యుత్తు అధికారులు నివేదికలో పేర్కొన్నారు. వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సైతం ట్వీట్ చేశారు. కాగా.. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి గురువారం జిల్లా దవాఖానను సందర్శించారు. విద్యుత్తు సరఫరాలో అంతరాయంపై ఆరా తీశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఏడాదిలో ఒక్కసారి కరెంట్ పోతేనే ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు.

నమస్తే ఎఫెక్ట్

'ఎంజీఎం' సూపరింటెండెంట్‌కు షోకాజ్ నోటీసులు

కాశీబుగ్గ, మే 23: వరంగల్ ఎంజీఎం దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ జీ చంద్రశేఖర్‌కు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ నుంచి షోకాజ్ నోటీసులు ఇచ్చినట్టు తెలిసింది. మంగళవారం దవాఖానలో విద్యుత్తు అంతరాయంతో రోగులు ఇబ్బందులు పడ్డ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సమీక్ష నిర్వహించింది. ఈ మేరకు వెంటనే నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. అలాగే ఎంజీఎంలో జరిగిన విద్యుత్తు అంతరాయంపై ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ రాంకుమార్ రెడ్డి ప్రభుత్వానికి నివేదిక పంపినట్టు సమాచారం.

ముగిసిన ఎడ్‌సెట్.. 87% హాజరు

హైదరాబాద్, మే 23 (నమస్తే తెలంగాణ): ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్షను గురువారం 79 పరీక్ష కేంద్రాల్లో రెండు విడతలుగా విజయవంతంగా నిర్వహించినట్టు సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ టీ మృణాళిని పేర్కొన్నారు. 33,879మందికి గానూ 29,463మంది అభ్యర్థులు హాజరైనట్టు తెలిపారు. 87శాతం హాజరు నమోదైందని పేర్కొన్నారు.

అనర్హులకు 'ఫార్మసీ' రిజిస్ట్రేషన్లు?

- 2021–22లో ఫెయిలైన విద్యార్థులకు సర్టిఫికెట్లు
- మాజీ రిజిస్ట్రార్ రామ్‌దాస్‌పై విచారణ చేపట్టాలి
- పీసీఐకి ఆకుల సంజయ్‌రెడ్డి ఫిర్యాదు

హైదరాబాద్, మే 23 (నమస్తే తెలంగాణ): ఫార్మసీలో డిప్లొమా ఫెయిలైన విద్యార్థులకు కూడా అక్రమంగా తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్ చేశారని తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు ఆకుల సంజయ్ రెడ్డి ఆరోపించారు. కౌన్సిల్ మాజీ రిజిస్ట్రార్, ప్రస్తుతం డీసీఏ డిప్యూటీ డైరెక్టర్‌గా ఉన్న జీ రామ్‌దాస్ 2021–22 మధ్యకాలంలో వందల మందికి దొడ్డిదారిన 'రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్' సర్టిఫికెట్లు ఇచ్చారని పేర్కొన్నారు. ఈ ఘటనపై విచారణ జరిపించాలని కోరుతూ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కార్యదర్శి అపూర్వ చంద్రకు, ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) అధ్యక్షుడు మోంటు ఎం పటేల్‌కు, పీసీఐ రిజిస్ట్రార్ అనిల్ మిట్టల్‌కు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినట్టు గురువారం తెలిపారు. ప్రజారోగ్యాన్ని కాపాడటంలో ఫార్మసిస్టులు కీలక పాత్ర పోషిస్తారని గుర్తు చేశారు. అలాంటిది అర్హత లేనివాళ్లు ఫార్మసిస్టులుగా చెలామణి అవుతూ, ఒక మందుకు బదులుగా వేరేవి ఇస్తే ఎంత ప్రమాదకరమో ఆలోచించాలని కోరారు. ఫెయిలైన వారికి కూడా సర్టిఫికెట్లు ఇచ్చేస్తే ఇక కాలేజీలు, లెక్చరర్లు, నియమనిబంధనలు ఎందుకు? అనే ప్రశ్న ఉత్పన్నం అవుతున్నదని పేర్కొన్నారు. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంజయ్‌రెడ్డి కోరారు.

ఇరాన్ కేంద్రంగా అవయవాల అక్రమ రవాణా!

హైదరాబాద్ సిటీబ్యూరో, మే 23 (నమస్తే తెలంగాణ): ఇరాన్ కేంద్రంగా అవయవాల అక్రమ రవాణా జరుగుతున్నట్టు కేంద్ర దర్యాప్తు సంస్థలు అనుమానిమానిస్తున్నాయి. మన దేశంలో కూడా అక్రమ రవాణా జరుగుతున్నట్టు గుర్తించాయి. బాధితుల్లో హైదరాబాద్, బెంగళూరుకు చెందినవాళ్లు ఉన్నట్టు అనుమానిస్తున్నాయి. కిడ్నీ, కాలేయం వంటి అవయవాలకు అంతర్జాతీయంగా ఎక్కువగా డిమాండ్ ఉండటంతో ముఠాలు వీటిపైనే కన్నేశాయి. లైవ్ ట్రాన్స్‌ప్లాంట్ పద్ధతిలో అవయవాల రవాణాకు ఎక్కువ అవకాశాలున్నాయి. కొన్ని ముఠాలు అమాయకులకు డబ్బు ఆశ చూపించి, అవయవాలను సేకరించి రవాణాకు పాల్పడుతున్నాయి. మన దేశం నుంచే అవయవాల రవాణా జరుగుతున్నట్టు అనుమానిస్తున్న కేంద్ర దర్యాప్తు సంస్థలు దీనికి అడ్డుకట్ట వేసేదిశగా చర్యలు చేపడుతున్నాయి.

విద్యా - ఉద్యోగ సమాచారం

నేడు పాలిసెట్

హైదరాబాద్, మే 23 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో నేడు నిర్వహించనున్న పాలిసెట్–2024 పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేసినట్టు గురువారం రాష్ట్ర సాంకేతిక విద్యా, శిక్షణ మండలి(ఎస్‌బీటీఈటీ) కార్యదర్శి పుల్లయ్య తెలిపారు. 259 పరీక్ష కేంద్రాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు నిర్వహించనున్న పరీక్షకు 92,808మంది విద్యార్థులు హాజరుకాబోతున్నట్టు వివరించారు. గంట ముందుగా అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్ష ప్రారంభమైన తర్వాత ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన అనుమతించబోమని కార్యదర్శి స్పష్టం చేశారు.

నేటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ

హైదరాబాద్, మే 23 (నమస్తే తెలంగాణ): ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను శుక్రవారం నుంచి జూన్ 3 వరకు నిర్వహించనున్నట్టు గురువారం ఇంటర్ బోర్డు సెక్రటరీ తెలిపారు. 926 పరీక్ష కేంద్రాల్లో 4,27,015 మంది పరీక్షలకు విద్యార్థులు హాజరవుతారని పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి 12గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 వరకు పరీక్షలు జరుగుతాయని వివరించారు. వివరాల కోసం 040–24655027, లేదా help desk_ie@telangana.gov.in ను సంప్రదించాలని సూచించారు.

బధిరుల ఆశ్రమపాఠశాలలో అడ్మిషన్లు

హైదరాబాద్, మే23 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ప్రభుత్వ దివ్యాంగుల సాధికారతశాఖ ఆధ్వర్యంలో మలక్‌పేట బధిరుల ఆశ్రమ పాఠశాల (చెవిటి)లో ఒకటో తరగతి నుంచి 8వ తరగతి వరకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. పాఠశాల ప్రిన్సిపాల్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. అడ్మిషన్ల కోసం 94403 62946, 94909 42597 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఎస్సీ గురుకులాల్లో 'ఇంటర్' దరఖాస్తులు

హైదరాబాద్, మే23 (నమస్తే తెలంగాణ): ఎస్సీ గురుకులాలోని ఇంటర్ కాలేజీల్లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ, ఎంఈసీ, వొకేషనల్ కోర్సుల్లో ప్రవేశాలకు శుక్రవారం నుంచి ఈ నెల 31వరకు దరఖాస్తు చేసుకోవాలని గురుకుల సొసైటీ కార్యదర్శి సీతాలక్ష్మీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది పదోతరగతి పాసైన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా రూ.100 ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నెలాఖరులో గ్రూప్-1 హాల్‌టికెట్లు!

హైదరాబాద్, మే 23 (నమస్తే తెలంగాణ): ఈ నెలాఖరులో గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్ష హాల్‌టికెట్లను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచే అవకాశం ఉన్నదని టీఎస్‌పీఎస్సీ తెలిపింది. ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీకి జూన్ 9న గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు వెల్లడించింది. ఈ పరీక్షను వాయిదా వేసేది లేదని అధికారులు స్పష్టంచేశారు. రాష్ట్రవ్యాప్తంగా 4.03 లక్షల మంది అభ్యర్థులు పరీక్షకు దరఖాస్తు చేసుకొన్నారని పేర్కొన్నారు. త్వరలోనే హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ తేదీని ప్రకటిస్తామని తెలిపారు.

'పదోన్నతులు, బదిలీలు చేపట్టండి'

హైదరాబాద్, మే23 (నమస్తే తెలంగాణ): ఎస్సీ గురుకులాల్లోని సిబ్బందికి వెంటనే పదోన్నతులు కల్పించి, బదిలీలు చేపట్టాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయులు, ఉద్యోగుల అసోసియేషన్ (టీఎస్‌డబ్ల్యూఆర్‌టీఈఏ) డిమాండ్ చేసింది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షుడు బాలరాజు నేతృత్వంలో ప్రతినిధి బృందం ఎస్సీ గురుకుల సొసైటీ కార్యదర్శి సీతాలక్ష్మీకి వినతి పత్రం అందజేసింది. గురుకుల సొసైటీలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులకు డీఏ బకాయిలను, ఇంక్రిమెంట్లను విడుదల చేయాలని కోరారు.

Format C-2

(For political party to publish in website, newspapers, TV)

Declaration about criminal antecedents of candidates set up by the party

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors.Vs.Union of India & Anr.)

Name of the Political Party : **BHARAT RASHTRA SAMITHI**

Name of the Election : **BYE- ELECTIONS TO TELANGANA LEGISLATIVE COUNCIL FROM WARANGAL-KHAMMAM-NALGONDA GRADUATES' CONSTITUENCY-2024**

Name of State/~~UT~~ : **TELANGANA**

1	2	3	4		5		
Sl. No.	Name of Constituency	Name of Candidate	(A) Pending Criminal cases		(B)Details about cases of conviction for criminal offences		
			Name of Court, case No. & Status of the cases(s)	Sections of the Acts concerned & brief description of offence(s)	Name of Court & date(s) of orders(s)	Description of offence(s) & Punishment imposed	Maximum Punishment Imposed
1.	WARANGAL-KHAMMAM-NALGONDA GRADUATES'	**RAKESH ANUGULA**	1. Crime No.512/2023 P.S.Subedari, Hanumakonda District C.C.No:889/2024 IIIrd Addl. JFCM, Hanumakonda Accused No.1	Sec. 143, 147, 148, 452, 535 R/w 149 of IPC Allegation of forming un-lawful assembly with an intention to house trespass and assault to deter a public servant from discharging of his duty	29.12.2023 CC.No: 2647/2020 Junior Civil Court Warangal-I	U/S. 143, 149, 188, 341, 504, 506 Allegation of defamation, making false statement, rumour etc circulated with intend to cause mutiny or offence against the public peace and criminal intimidation	Rs. 1500/- Fine imposed and paid
			2.Crime No.258/2018 P.S. Hasanparthy, Hanumakonda District CC.No:246/2019 Principal JFCM Hanumakonda Accused No.2	Sec. 188 of IPC Allegation of disobedience to an order lawfully promulgated by a public servant			
			3.Crime No.20/2021 P.S.Matampally, Suryapet District Not Yet Numbered Judl.First Class Magistrate, Huzurnagar	Sec. 143, 144, 147, 148, 323 R/w 149 IPC Allegation of forming un-lawful assembly with an intention to causing hurt to deter a public servant from discharging of his duty			
			4.Crime No.6/2022 One Town, Karimnagar Police Station Not Yet Numbered	Sec. 153, 500, 505 (2) & 506 of IPC Allegation of defamation, making false statement, rumour etc circulated with intend to cause mutiny or offence against the public peace and criminal intimidation			
			5. Crime No.1/2021 P.S.Matwada, Warangal District Not Yet Numbered	Sec.341, 447, 143 R/w 149 of IPC Allegation of forming un-lawful assembly and conducted Dharna in front of KMC and obstructed employee in entering into KMC, Warangal			
			6. Crime No.7/2022 One Town, Karimnagar Police Station C.C.No:717/2022 IInd Addl.JFCM Karimnagar	Sec.188 IPC and Sec.51 (B) of Disaster Management Act Allegation of disobedience to an order lawful promulgated by a public servant and refuse to comply with any direction given by or on behalf of the Central Government			

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency

Sd/- **Signature of the Officer bearer of the Political Party**

Name and Designation: SOMA BHARATH KUMAR

General Secretary

BHARAT RASHTRA SAMITHI

Telangana Bhavan, Road No.10, Banjara Hills, Hyderabad-500034.